95 న్యూస్ పేపర్
95 NEWS ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్
ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్
సంపుటి 02 సంచిక 72
శనివారం మే 03 2025 పేజీలు:8 వెల 2రూ.




# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు,

## అందుకే ఒకసారి ఆలోచించండి- ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడాలని ముఖ్యమంత్రి రేవంత్ రిక్వెస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, అందుకే సమ్మెపై ఒకసారి ఆలోచన చేయాలని కార్మికులను కోరారు రేవంత్ రెడ్డి. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని చెప్పారు. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉందని తేల్చి చెప్పారు.

"గత పదేళ్లలో ఎంతో విధ్వంసం జరిగింది. రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు. మీ కోసమే ఖర్చు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు. అందుకే ఒకసారి ఆలోచించండి.

కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది. పదేళ్లు ఏమీ చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు.

ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి. నమ్ముకున్న మీకు అండగా ఉంటా" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మెకు దిగాలను ఆర్టీసీ కార్మికులు నిర్ణయించుకున్నారు. మే 7 నుంచి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ తీర్మానించింది. సమ్మెకి సంబంధించిన పోస్టర్‌ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టీసీ సమ్మెకు జేఏసీ పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జేఏసీ డిమాండ్ చేసింది.



## 'నా పక్కన శశి థరూర్.. వాళ్లకు నిద్రపట్టదేమో': మోదీ వ్యంగ్యాస్త్రాలు

- రూ.8,900 కోట్ల వ్యయంతో నిర్మించిన విళించం సీపోర్టును ప్రధాని ప్రారంభించారు.
- ఈ కార్యక్రమంలో తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ పాల్గొన్నారు.
- శశిథరూర్ కార్యక్రమంలో పాల్గొనడంపై ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.
- "ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది" అని మోదీ పరోక్షంగా కాంగ్రెస్‌ను చమత్కరించారు.
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తదితరులు పాల్గొన్నారు.
- ఈ సీపోర్ట్‌తో కేరళలో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని మోదీ అన్నారు.
- అంతర్జాతీయ వాణిజ్యం, షిప్పింగ్‌లో భారత పాత్రను గణనీయంగా మారుస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

2 లో

## కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది: మాజీ మంత్రి హరీశ్‌రావు



- తెలంగాణను భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, మరోవైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.

2 లో

## మధ్యాహ్నం హై టెంపరేచర్లు.. సాయంత్రం వర్షాలు..

తెలంగాణలో మూడు రోజులు ఇదే పరిస్థితి



2 లో

## గవర్నర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్: దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయం.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కృషి ఫలితమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి ప్రామాణికంగా స్పష్టమైన లెక్కల్ని వెల్లడించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ విషయంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎవరెన్ని మాట్లాడినా... కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణన, కులగణన చేపడుతోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. చౌకబారు విమర్శలు చేసేవారు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కులగణనను తాము ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ విజయశాంతి, కాంగ్రెస్ సీనియర్ నేతలు వీహెచ్, మధుయాష్కి తదితరులు ఉన్నారు.

# బిసిల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు

**మాపై విమర్శలు చేస్తే సహించం**

**విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే దానం**

**తెలంగాణ ముమ్మాటికీ రోల్ మోడల్ అన్న బీర్ల అయిలయ్య**

2 లో



## గొర్రెల పంపిణీ కుంభకోణం.. దర్యాప్తులో కీలక పరిణామం



2 లో



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల

## ప్రధాని మోదీకి మనఃపూర్వక స్వాగతం.. కేంద్రం సాయం మరువలేనిది: సీఎం చంద్రబాబు

పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి మనఃపూర్వకంగా స్వాగతం పలుకుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఏపీలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని.. సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

### ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం


అమరావతి: పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.



# సంపాదకీయం

## అమరావతికి పునర్వైభవం



ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్‌ను నియంత్రించేందుకు తయారైన వ్యాక్సిన్లలో 33శాతం వాటా హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీదే. బయోటెక్ సంస్థను స్థాపించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో ఏర్పాటు చేసిన ఈ జీనోమ్ వ్యాలీలో 200కు పైగా ప్రధాన ఫార్మాస్యూటికల్ కంపెనీలు, 10వేల మందికి పైగా శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారు. ప్రపంచం మొత్తంలోని టీకాలలో మూడవ వంతు ఇక్కడి నుంచే వస్తున్నాయి. విశాలమైన రాజధాని ప్రాధాన్యత ఏమిటో హైదరాబాద్‌ను చూస్తే అర్థమవుతుంది. హైదరాబాద్ కేవలం తెలంగాణకే కాదు... దేశంలోనే నేడు పెద్ద నగరాలలో ఒకటి అయ్యింది. అదే అనుభవంతో ఆర్థిక, ప్రజా రాజధాని చెయ్యాలని ప్రభుత్వం అమరావతి నిర్మాణం తలపెట్టింది. విశాలమైన రోడ్లు, అండర్ గ్రౌండ్ పవర్ లైన్స్, నీటి వసతి, ఒక ఆహ్లాదకరమైన, ప్రపంచ స్థాయి నగరంగా రాజధాని ప్రణాళిక సిద్ధం చేసి, పనులు ప్రారంభంకానున్నాయి. వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిన అమరావతి బ్రాండ్‌ను పునరుద్ధరిస్తూ ప్రజలు గర్వంగా చెప్పుకునేలా, ప్రపంచ స్థాయి నగరంగా రాజధాని అమరావతి నిర్మాణం జరగబోతున్నది.

రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రావాలంటే ఇతర రాష్ట్రాలకు దీటుగా రాజధాని ఉండాలన్న ఉద్దేశంతో ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని చేపట్టారు. చంద్రబాబుపై నమ్మకంతో రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా 58 రోజుల్లో 34,281 ఎకరాల భూముల్ని స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 2015 అక్టోబర్ 22న రాజధానికి ఉద్దండరాయునిపాలెంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. 2015లో పనులు ప్రారంభించి... హైకోర్టు, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నివాస భవనాలు, రహదారుల నిర్మాణాన్ని చేపట్టారు. అయితే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షపూరితంగా వ్యవహరించి భూములిచ్చిన రైతులను అక్రమ కేసులతో వేధించి, అవమానించి, రాజధాని పనులు నిలిపివేశారు.

పాలకులు ఎవరైనా అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ ఇతర రాష్ట్రాలకు, ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అందుకు విరుద్ధంగా జగన్‌రెడ్డి విధ్వంసానికి పాల్పడి, రాష్ట్రానికే తలమానికమైన ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. వైసీపీ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జగన్‌రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా శాంతియుతంగా, నిర్విరామంగా రైతులు, మహిళలు 1632 రోజుల పాటు అలుపెరుగని పోరాటం చేశారు.

పెట్టుబడులు, ఉపాధి కల్పన దిశగా అమరావతి పునర్నిర్మాణం చేయడంతో పాటు మిగిలిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారు. ప్రతి జిల్లాలోను పారిశ్రామిక అభివృద్ధి జరిగేందుకు బాటలు వేశారు. వినూత్న నగరంగా అమరావతిని నిర్మించేందుకు సింగపూర్ ప్రభుత్వం ఇచ్చిన మాస్టర్ ప్లాన్‌ను ప్రామాణికంగా తీసుకున్నారు. ప్రజలపై భారం పడకుండా సొంతంగా నిధులు సమకూర్చుకోగలిగిన ప్రాజెక్టుగా దీనిని రూపొందించారు.

అమరావతిని రాజధానిగా నిర్మిస్తే కృష్ణా, గుంటూరు జిల్లాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని వైసీపీ తన పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా దుష్ప్రచారం చేయించడం సిగ్గుచేటు. అమరావతి నిర్మాణానికి ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిని దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పులను వడ్డీలతో సహా చెల్లించవచ్చు. మిగిలిన డబ్బుని 175 నియోజకవర్గాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు. రాజధానిలో నిర్మాణాలు అన్నీ పోగా, రూ.2లక్షల కోట్ల పైబడి విలువైన మిగులు భూములు అమరావతిలో ఉన్నాయి. పదేళ్ల తరువాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ ఎకరం రూ.50 కోట్లకు పైగా పెరుగుతుంది. అయితే, రాష్ట్ర నిధులన్నీ అమరావతికి ఖర్చు చేస్తున్నారంటూ ప్రాంతీయ చిచ్చు పెట్టే కుట్ర రాజకీయాలు చేస్తూ, అబద్ధాలు ప్రచారం చేస్తున్నది జగన్ ముఠా. అమరావతి పూర్తయితే పెట్టుబడులన్నీ ఏపీకి వస్తాయనే భయంతో వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది.

భూసమీకరణలో భూములు ఇచ్చిన వారిలో 32శాతం ఎస్సీలు, ఎస్టీలుబీ బీసీలు 14శాతం, రెడ్డి సామాజికవర్గం 20శాతంబీ కమ్మ సామాజికవర్గం 18శాతంబీ కాపు సామాజికవర్గం 9శాతంబీ ముస్లిం సామాజికవర్గం మూడు శాతం ఉన్నారు. ఇలాంటి చోట కులం రంగువేసే ప్రయత్నం జగన్ ముఠా చేస్తున్నది. జగన్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.2లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడంతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారు. మూడు రాజధానుల పేరుతో కుల చిచ్చు, ప్రాంతీయ చిచ్చు పెట్టి, తన కుంభకోణాల నుండి ప్రజల దృష్టి మళ్లించే కుట్ర చేశారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అమరావతిని కుప్పకూల్చారు. ఎక్కడి పనులు అక్కడ ఆపేశారు. రాజధాని నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు తెచ్చిన మెటీరియల్‌ను కూడా తమ అనుచరులతో దోపిడీ చేయించారు. వాస్తవానికి అమరావతి ప్రాంతంలో దళితులు, బీసీలు ఎక్కువగా ఉన్నారు. దళిత రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి, వారి చేతులకు బేడీలు వేసి జైళ్లకు తరలించి, హింసించారు.

అమరావతి వంటి రాజధాని వస్తే రాష్ట్రానికే పేరు, గుర్తింపు వస్తుంది. ఇదొక ఆర్థికశక్తిగా మారి రాష్ట్రాన్ని నడిపిస్తుంది. ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. సంపద సృష్టికి కేంద్రంగా అమరావతి ఉంటుంది. అమరావతి 2.0 పనులను నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి.

ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి 15 వేల కోట్ల రుణం మంజూరైంది. జర్మనీకి చెందిన డెవలప్‌మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు, హడ్కో నుంచి 15,400 కోట్లు రుణాలు రావడం హర్షణీయం. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన రాజధాని అమరావతి అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు మోదీ చేతుల మీదుగా మరోసారి కూటమి ప్రభుత్వం అమరావతి 2.0కు శ్రీకారం చుట్టింది. అమరావతి రాజధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుంది.

రైతుల ప్రాణత్యాగాలు ఓవైపు... పోరాటాలు మరోవైపు... న్యాయస్థానాల జోక్యంతో రాజధాని అమరావతి చెక్కుచెదరకుండా అలా నిలబడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పరిపాలనా దక్షతతో ప్రపంచబ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకులను ఒప్పించి, తెచ్చిన నిధులతో అమరావతి పనులు రానున్న కాలంలో పరుగులు పెట్టబోతున్నాయి.

# బీసీల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు

మొదటిపేజీ తరువాయి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్‌గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్‌గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహోసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణని ముందుకు తీసుకెళు న్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేపు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్‌లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న నిజాలు మాట్లాడారని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత పదేళ్లలో అభివృద్ధి చేయలేదని అన్న కవిత మాటలను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కవితకి తలసరి ఆదాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతు రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కులగణనలో పాల్గొనలేదని.. అప్పుడు కవితకి సామాజిక న్యాయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కవితకి ఏం గుర్తుకురాదని విమర్శించారు. అధికారం పోయాక సామాజిక న్యాయమని కవిత అంటు-న్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పేదల నాయకుడని అభివర్ణించారు. ఇచ్చిన హామీలని ఒక్కొక్కటి అమలు చేస్తూ బీఆర్ఎస్ కంటే రేవంత్ ప్రభుత్వంలో మంచి పాలన అందిస్తున్నామని చెప్పారు. వరి ఏస్తే ఉరే అని చెప్పి కేసీఆర్ ఫాంహౌస్‌లో వరి పండిచినప్పుడు కవితకి రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు వచ్చేవని అన్నారు. గత పదేళ్లు ప్రశ్నించని కవిత తన పార్టీలో ప్రాధాన్యత తగ్గగానే ప్రశ్నించటం ప్రారంభించిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## 'నా పక్కన శశి థరూర్.. వాళ్లకు నిద్రపట్టదేమో': మోదీ వ్యంగ్యాస్త్రాలు

మొదటిపేజీ తరువాయి

తిరువనంతపురం: ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు.

"ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయింది" అని మోదీ పరోక్షంగా కాంగ్రెస్ ను చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. "దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించా" అని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది.

ఈ కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ సీపోర్ట్‌తో కేరళలో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందన్నారు. అంతర్జాతీయ వాణిజ్యం, షిప్పింగ్‌లో భారత పాత్రను గణనీయంగా మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది: మాజీ మంత్రి హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

జహీరాబాద్: భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

"సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుంది" హరీశ్ రావు తెలిపారు.

# గొర్రెల పంపిణీ కుంభకోణం.. దర్యాప్తులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి

గొర్రెల పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గురువారం రాత్రి కోకాపేట్‌లోని మూవీటవర్‌లో కాంట్రాక్టర్ మొయినుద్దీన్ భార్య నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు.

హైదరాబాద్: గొర్రెల పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గురువారం రాత్రి కోకాపేట్‌లోని మూవీటవర్‌లో కాంట్రాక్టర్ మొయినుద్దీన్ భార్య నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. అతడి ఖాతా నుంచి భార్య ఖాతాకు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు. ఏసీబీ సోదాలను తొలుత మొయినుద్దీన్ భార్య అడ్డుకుంది. సెర్చ్ వారెంట్ చూపించి అధికారులు శుక్రవారం తెల్లవారుజాము 2.30 గంటల వరకు తనిఖీలు చేశారు. 2 కార్లను సీజ్ చేసి కార్యాలయానికి తరలించారు.

గొర్రెల పంపిణీలో సుమారు రూ.700 కోట్ల మేర నిధులు పక్కదారి పట్టినట్లు ఏసీబీ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే 10 మంది వరకు పశుసంవర్ధకశాఖ అధికారులతో పాటు అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఓఎస్డీగా పనిచేసిన కల్యాణ్‌ను సైతం ఏసీబీ అరెస్ట్ చేసింది. అయితే కేసు నమోదు కాగానే మొయినుద్దీన్‌తో పాటు ఆయన తనయుడు ఇక్రమ్, మరో కీలక నిందితుడు విదేశాలకు పారిపోయారు. దీంతో వారిపై అప్పట్లోనే ఏసీబీ లుక్‌అవుట్ సర్క్యులర్ (ఎల్‌వోసీ) జారీ చేసింది. తాజాగా కొంత సమాచారం లభించిన నేపథ్యంలోనే మొయినుద్దీన్ భార్య నివాసంలో సోదాలు చేసినట్లు తెలుస్తోంది.

# మధ్యాహ్నం హై టెంపరేచర్లు.. సాయంత్రం వర్షాలు..

మొదటిపేజీ తరువాయి

మధ్యాహ్నం హై టెంపరేచర్లు..సాయంత్రం వర్షాలు..తెలంగాణలో మూడు రోజులు ఇదే పరిస్థితి

తెలంగాణలో రానున్న మూడు రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వానలు కురుస్తాయి..గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షంపడే ఛాన్స్ ఉందని అంచనావేసింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, జనగాం, సూర్యాపేట, ములుగు, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో వానలు పడతాయని రెయిన్ అలెర్ట్ జారీ చేసింది. ఇక హైదరాబాద్ సిటీ విషయానికివస్తే మరో రెండు రోజులు తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

రేపటినుంచి (శనివారం) మూడు రోజుల పాటు టెంపరేచర్లు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. పగటిపూట ఎండలు, సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షాలకుఎక్కువగా ఛాన్స్ ఉందని అంచనా వేస్తుంది. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో 40నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం

# 'అమరావతి'కి సహకరిస్తాం.. ఏపీ కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలు: మోదీ

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

అమరావతి: అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ (%ూవీ వీశీఅఱ%) అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. "దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది" అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు.

### చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు..

"టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది" అన్నారు.




### పవన్ జీ.. ఇది మనమే చేయాలి..

"ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నా" అన్నారు.

"ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుంది" అని చెప్పారు.

### కనెక్టివిటీకి కొత్త అధ్యాయం..

"ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం"

# భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా పరిగి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీకి పాలాభిషేకం

**పరిగి:95 న్యూస్ మే 2**
పరిగి పట్టణ శాఖ భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో భారతదేశంలో జన గణనతో పాటు కుల గణనను నిర్వహించాలని తీసుకున్నటువంటి నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు ఆహ్వానించదగ్గటువంటి విషయం ఈ దేశంలో స్వతంత్రం రాకముందు నిర్వహించినటువంటి కుల గణన నిర్వహించకపోవడం ద్వారా సమాజంలో ఉన్నటువంటి కులాల మధ్యన ఆర్థిక అసమానతలు పెరగడం వారి యొక్క జీవన ప్రమాణం దెబ్బ తినడం దేశ అభివృద్ధిపై దీని యొక్క ప్రభావం ఉండడం అన్నిటిని గమనించి నటువంటి నరేంద్ర మోడీ కచ్చితంగా కులగలను భారతదేశంలో నిర్వహించి అన్ని వర్గాల యొక్క అభివృద్ధిని కోరుకున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ కుల ఘనన నిక్కచ్చిగా నిర్వహించి ఖచ్చిత మైనటువంటి పద్ధతిలో సేకరించి అందరి అభివృద్ధికి సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదంతో ముందుకు పోయేదానికి కేంద్ర





ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం కోసం కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల జన గణనలతో పాటు గణనని నిర్వహించి దేశ చరిత్రలోనే మరొక అధ్యాయాన్ని లిఖించడం జరుగుతుందని ఇది భారతీయ జనతా పార్టీ యొక్క విజయం కేంద్ర ప్రభుత్వం యొక్క విజయం గా స్వాగతిస్తా ఉన్నాము కానీ కాంగ్రెస్ మేము చేసినటువంటి ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అపోహాలో వారి ప్రభుత్వంలో కనీసం కుల గణన కూడా ప్రతిపాదన చేయనటువంటి కాంగ్రెస్ పార్టీ నేడు ప్రగల్బాలు పలకడం భారత ప్రజలందరూ ఈ విషయాలు గమనిస్తున్నారని విషయాన్ని ప్రతిపక్ష పార్టీ తెలుసుకోవాలని చెప్పేసి ఈ తెలంగాణను చేసినటువంటి కుల గణన ద్వారా అన్ని తప్పులు తడక లెక్కలతో సమాజంలో ఉన్నటువంటి కులాల మధ్యన కొట్లాటలు పెట్టి ప్రయత్నం చేసిందని చెప్పేసి కాంగ్రెస్ యొక్క నిబద్ధత కేవలం వారి కుటుంబ పాలన పైనే తప్ప క్రింది వర్గాల నిమ్మ వర్గాల యొక్క అభివృద్ధి పైన ఎప్పుడూ లేదనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అందరికీ అర్థమైందని ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త సమాజంలోకి వెళ్లి ఈ విషయాల పైన పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, జిల్లా కార్యదర్శి వి. పెంటయ్య గుప్తా, పట్టణ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి, ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి రమేష్,పట్టణ కమిటీ సభ్యులు గుర్రపు రాజ్ కుమార్,వార్ల ఆంజనేయులు,నస్కల్ వెంకటయ్య,దోమ రమేష్ కుమార్, జైశ్రీరామ్, రుక్కుపల్లి నరసింహ, జాక సురేష్, మూడవత్ రాజు, ముకుంద శ్రీనివాస్,అజయ్ గుప్తా, సిహెచ్ అనిల్ బీజేవైఎం,మంగళి మల్లయ్య, అడివి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**కుల్కచర్ల:95 న్యూస్ మే 2**
సామాజిక న్యాయం కోసం దేశమంతట జన గణనతో పాటు కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం.ఒబీసీ మోర్చ మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేసిన బిజెపి నాయకులు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ మాట్లాడుతూ..... జనగణన లో కుల గణన చివరి సారిగా 1931 లో నిర్వహించిన తరువాత 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించినప్పటికీ ఎప్పుడు కులగణన చేయలేదు. నేడు విశ్వ గురువు నరేంద్ర మోడీ చేపడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేంద్ర మోడీ మమ్మల్ని అనుసరిస్తున్నారు అనడం సిగ్గుచేటు చర్య అని అన్నారు.దేశంలో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కులగణనను





చేపడుతుందన్నారు.పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చెప్పిన అంత్యోదయ సిద్ధాంతా న్ని కేంద్ర ప్రభుత్వం పాటిస్తుందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి సైతం అభివృద్ధి ఫలాలు అందినప్పుడే దేశం అన్నిరంగాలలో ప్రగతి సాధిస్తుందన్నారు. సబ్కా సాత్,సబ్కా వికాస్,సబ్కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో నరేంద్ర మోడీ దేశ ప్రజలందరి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన కేవలం కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసమే జరిగిందన్నారు. మైనార్టీలను బీసీ జనాభాలో కలిపి బీసీలకు దక్కాల్సిన వాటా మైనార్టీలకు కట్టబెట్టేందుకు కుట్ర చేశారని దీనిని బీసీలంతా వ్యతిరేకించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ కులాల మధ్య చిచ్చుపెట్టి అధికారాన్ని నిలుపుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర మంత్రివర్గంలో, నామినేటెడ్ పదవుల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు దక్కాల్సిన వాటా ప్రకారం స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు సిహెచ్ హనుమంతు, పోమాల నరేష్, పెరమళ్ళ వెంకటేష్,యువ మోర్చ నాయకులు శ్రీశైలం, ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు, బిజ్జారం రామచంద్రయ్య, కార్యదర్శిలు మంచమోని రామకృష్ణ,సుంకు మల్లేశం, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మహేష్ నాయక్, రాజేందర్ నాయక్,పుట్టపాటి ఆంజనేయులు,బాయ్ గాడి వెంకటేష్, ధనుంజయ్, పర్వతపురం కృష్ణయ్య, శివ, చెన్నయ్య,నీరటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి ఆర్టీసీ బస్టాండ్ లో నగలు నగదు దొంగలించిన అంతర్ రాష్ట్ర ముఠా అరెస్ట్

- బస్టాండ్ లో ప్రయాణికులు రద్దీగా ఉండే ప్రదేశమే దొంగతనాలకు టార్గెట్
- రద్దీగా ఉన్న ప్రదేశాలలో వారంతట వారే గందరగోళ పరిస్థితి సృష్టించి ప్రయాణికుల దృష్టి మళ్లిస్తారు
- సిద్దాపురం గ్రామం ఆత్మకూరు మండలం నంద్యాల జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన దొంగల ముఠా అరెస్ట్

**పరిగి: 95 న్యూస్ మే 2**
పరిగి సిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్ తో కలిసి వివరాలు వివరించారు.డీఎస్పీ శ్రీనివాస్ తెలిపిన విరాళా ప్రకారం పరిగి బస్ స్టేషన్ లో గత నెల 17వ తేదీ రోజు ఇద్దరు వ్యక్తుల నుంచి బంగారు నగలు నగదు దొంగలించిన వ్యక్తులను పరిగి పోలీసులు చాకచక్యంగా పట్టుకొని రిమాండ్ కు







తరలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామం చెందిన గుంజల గిద్దన్న అతని భార్య ఆగిరమ్మ వారి కూతురు కీర్తి గిద్దన్న బావ ప్రసాద్ లు చాలా రోజుల క్రింద నుండి రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్లలో దొంగతనాలు చేసి తిరిగేవాళ్లు. రద్దీగా ఉండే ప్రదేశాలలో నలుగురు కలిసి కావాలని ఒకరికి ఒకరు తోపుకొని గందరగోళ పరిస్థితి సృష్టించి ప్రయాణికుల దృష్టి మళ్లించి వారి దగ్గర నుంచి నగదు బంగారు వెండి నగలు దొంగతనం చేస్తూ ఉండేవారు. అందులో భాగంగానే పరిగి బస్టాండ్లో గత నెల 17వ తేదీ రోజు ఇద్దరి ప్రయాణికుల దగ్గర బంగారు నగలు నగదు దొంగతనం చేసి వాళ్ళ ఊరికి వెళ్ళిపోయారు.పరిగి పోలీస్ స్టేషన్ లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు చెక్ చేసి పాత నేరస్తుల గురించి ఎంక్వయిర్ చేసి ఇంతకు మొదలు వివిధ పోలీస్ స్టేషన్ లో పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో దొంగతనాలు చేసి పట్టుబడ్డ నేరస్తుల వివరాలను తెలుసుకొని ఒక నిర్ధారణకు వచ్చి గత మూడు రోజుల క్రితం ఆగిరమ్మ, కీర్తి , ప్రసాద్ ను పట్టుకొని విచారించగా నేరం అంగీకరించినారు. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లో ఇదివరకే పలు కేసులు ఉన్నాయని తెలిపారు. వీరిని శుక్రవారం రిమాండ్ కు తరలించారు.వీరిని పట్టుకోవడానికి కృషిచేసిన పరిగి ఎస్.ఐ సంతోష్ కుమార్, సిబ్బంది గోపాల్, జావీద్, బాలు నాయక్ లను పరిగి డీఎస్పీ శ్రీనివాస్ అభినందించారు.

## పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి టా ప్ర ఆధ్వర్యంలో ఘన సన్మానం

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు హుజూరాబాద్ పట్టణం సైదాపూర్ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో ఇటీవల పదవి విరమణ పొందిన పెద్ద పేట రమేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావుపల్లి గారిని ఘనంగా సన్మానించనైనది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా భావి భారత పౌరుల విద్యాభివృద్ధి కొరకు ఉపాధ్యాయునిగా ఉత్తమ సేవలందించిన రమేష్ గారిని ఈ సందర్భంగా అభినందించినారు పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ విశ్రాంతి తీసుకుని హాయిగా తమ జీవితాన్ని గడపవలసినటువంటి తరుణంలో పెండింగ్ డీఏ ల కొరకు పిఆర్సి కొరకు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయడము ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనం అన్నారు మార్చ్ 2024 నుండి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ అందరికి వెంటనే

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**డిసిసి కార్యదర్శి జి.వెంకట్ రాములు**




**పరిగి:95 న్యూస్ మే 2**
అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బీదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎంతో ఉపయోగపడు తున్నాయని డిసిసి కార్యదర్శి జి.వెంకట్ రాములు అన్నారు.పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సానేమోని సత్యముకు 42 వేల రూపాయల చెక్కు, భోజ వీరమని 34 వేల రూపాయల చెక్కును స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేశారు.డిసిసి కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా గత 16 నెలలుగా మా గ్రామంలో సుమారు 15 లక్షల వరకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు రికార్డు స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం మా గ్రామానికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.మాణిక్యం, బి.శ్రీనివాస్, వెంకటయ్య,రామ్ చరణ్, శ్రీనివాస్, ఎండి. నభి , గ్రామపంచాయతీ కార్యదర్శి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిహెచ్ఎంసి కమిషనర్ ని కలిసిన స్వచ్ఛ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ యూనియన్ సభ్యులు.

-సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించిన యూనియన్ సభ్యులు.
-సానుకూలంగా స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్.
- హర్షం వ్యక్తం చేసిన యూనియన్ సభ్యులు.




గ్రేటర్ హైదరాబాద్ నూతనంగా ఎన్నికైన జిహెచ్ఎంసి కమిషనర్ శ్రీ ఆర్వీ కర్ణన్ గారిని స్వచ్ఛ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ యూనియన్ సభ్యులు కలవడం జరిగింది. యూనియన్లో ఉన్న సమస్యలు కమిషనర్ శ్రీ ఆర్వీ కర్ణన్ గారికి తెలపడం జరిగింది. కార్మిక విభాగంలో హెల్త్ కార్డ్స్, ఇంక్రిమెంట్స్, ట్రాన్స్ఫర్స్, ప్రమాదంలో ఉన్నప్పుడు చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ వారికి ఒక ఉద్యోగం ఇలాంటి ఎన్నో సమస్యలు తో కూడిన ఒక వినతిపత్రం కమిషనర్ గారికి ఇవ్వడం జరిగింది. కమిషనర్ శ్రీ ఆర్వీ కర్ణన్ గారు సానుకూలంగా స్పందించడంతో యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు వై.రాజు, శ్రీధర్ జనరల్ సెక్రెటరీ , మహిళా ప్రెసిడెంట్ ఆర్. లలిత,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. నరసింహ ,రాజు, మున్నా ,అరవింద్ కుమార్ ,శ్రావణ్ ,మరికొందరు యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఖుదాన్పూర్ గ్రామంలో కేపీఎల్-5 చెన్నై ,ముంబై టీంల మ్యాచ్



**పరిగి: 95 న్యూస్ మే 2**
పరిగి మండలం కుదన్ పూర్ గ్రామం లో జరిగిన కేపీఎల్- 5, చెన్నై సూపర్ కింగ్స్, ముంబై రెండు టీమ్ ల మధ్య జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ విన్నర్ గా ముంబై రన్నర్ గా గెలవడం జరిగింది.ఈ రెండు టీమ్స్ కి స్పాన్సర్ ఎండి ఖాజా పాషా, కావాలి రమేష్,చెన్నై సూపర్ కింగ్స్ టీం విన్నర్ గా యాటకర్ల నర్సింలు, యాదయ్య, హైమద్, జంగయ్య , నాయుడు,రమేష్, వంశీ, ఫయాజ్, చందు, పాషా, సన్నీ, రన్నర్ టీం రమేష్ , శ్రీశైలం, మల్లేష్ , రఫీ, శివ, మల్లేష్, మధు, సాయి, వంశీ, కుమార్,సద్దాం, ఆర్గనైజర్స్ రమేష్, ఫెరోజ్, వెంకట్, నరేష్, రఫీ, సద్దాం, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 5 నుంచి 28 జిల్లాలలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు

**- 20 వ తేదీలోపు సదస్సులు పూర్తయ్యేలా ప్రణాళిక**

**- ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు**

**- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

**- జిల్లా కలెక్టర్లతో వీ.సీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





సమగ్ర అధ్యయనం జరిపిన మీదట రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావుతో కలిసి మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూభారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో పైలట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్ల నేతృత్వంలో ప్రతి మండలానికి రెండు బృందాలను నియమించాలని, ప్రతీ బృందంలో తహసీల్దార్, సర్వేయర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ బృందాలు నిర్దేశిత గ్రామంలోనే ఉంటూ భూ సమస్యలపై ప్రజలు, రైతుల నుండి అర్జీలు స్వీకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ వరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్నిలిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. కబ్జాలకు, అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూలను సైతం గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకుని పక్కాగా వాటి వివరాలను రికార్డులలో పొందుపర్చాలని ఆదేశించారు. కాగా, భూభారతి నూతన చట్టంపై రాష్ట్రంలో 605 మండలాలకు గాను ఇప్పటివరకు 590 మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని, 85,527 మంది పౌరులు, 1,62,577 మంది రైతులు అవగాహన సదస్సులలో పాల్గొన్నారని మంత్రి వివరించారు. ఇదిలా ఉండగా, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఒక్కో నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు గాను లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లకు సూచించారు. అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసిన వెంటనే ఏరోజుకు ఆ రోజు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు జాబితాను పంపి వారి ఆమోదం తీసుకోవాలని, ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేశారు.అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లబ్ధిదారుల చెక్ లిస్ట్ ను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు తమ అధీనంలో జాగ్రత్తగా భద్రపర్చాలని అన్నారు. లబ్ధిదారులు ఇంటిని 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరుపుతూ, మంజూరీ తెలుపబడిన ప్రతి లబ్ధిదారుడు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరపాలన్నారు. అదే సమయంలో నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో ఇంటి నిర్మాణ పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఈ మేరకు ఏ.ఈ స్థాయి అధికారులను ప్రతి మండలానికి ఒకరు చొప్పున కేటాయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి తక్షణమే లబ్ధిదారుల ఖాతాలలోకి ఇందిరమ్మ ఇళ్ల పథకం డబ్బులను జమ చేయాలని సూచించారు. కాగా, ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్ననీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నా రని ఇందుకోసం 24 జిల్లాలలో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటితో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, జిల్లాలో 3398 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల శాఖకు అనుగుణంగా మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో నాలుగు, డిచ్పల్లి, బోధన్ లలో రెండు చొప్పున ఎగ్జామ్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, ఈ విషయం అవగాహన కల్పించామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల నుండి ప్రశ్న పత్రాలు, పరీక్ష సామాగ్రిని పకడ్బందీ పోలీస్ బందోబస్తు మధ్య తరలింపు, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, ఏ.ఎన్.ఎం బృందాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ సాయిచైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అర్బన్ ఎమ్మెల్యే





నగరంలోని కంఠేశ్వర్ లో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న కంఠేశ్వర్ సార్వజనిక్ స్మశాన వాటిక శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ 19వ డివిజన్ కంఠేశ్వర్ సార్వజనిక్ స్మశాన వాటికలో వెయిటింగ్ హాల్ బర్నింగ్ ప్లాట్ఫారం, ప్రహరీ గోడల నిర్మాణానికి 14వ ఆర్థిక సంఘం ద్వారా 27 లక్షల వ్యాయంతో పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. స్మశాన వాటిక నిర్మాణ పనులు నాణ్యతతో త్వరతగతిన పూర్తి చేయ్యాలనీ కాంట్రాక్టర్ కి సూచించడం జరిగిందన్నారు. స్మశాన వాటిక అభివృద్ధి కి తోడ్పడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ మురళి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,మాజీ కార్పొరేటర్ న్యాలం రాజు, డివిజన్ నాయకులు నాగోళ్ళ రవి,చంద్ర మౌళి,ప్రభాకర్ రెడ్డి, జగదీశ్వర్,గుండు రవి,సాయి ప్రవీణ్ ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటిన మున్సిపల్ కమిషనర్



వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటిన మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శుక్రవారం నేషనల్ హైవే నూతన డివైడర్లపై పూల మొక్కలను నాటారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నేషనల్ హైవే నూతన డివైడర్ పై 200 వందల పూల మొక్కలు పెట్టించడం జరుగుతుందని అన్నారు. మెట్పల్లి పట్టణంలోని డివైడర్లపై నాటిన మొక్కలను సర్వ సుందరంగా కటింగ్ చేస్తూ వచ్చిపోయే ప్రజలకు ఆకర్షితంగా కనిపించేలా చేస్తున్నామని, ప్రతిరోజు రెండు పూటలా నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టాలని డివైడర్ మధ్యలో పిచ్చి గడ్డిని తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏ ఇ తిరుపతి ,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం,అశోక్,నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in సీఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి






**- జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 20 లక్షల విలువ గల 102 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత**

**- సైబర్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 02 : సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 102 మొబైల్ ఫోన్లను ( సుమారు 20 లక్షల విలువగల ) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు.సీఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక అర్ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు.ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 986 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సీఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిం దిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సీఈఐఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ ,హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ లు అజర్ యాకూబ్,మల్లేశంలను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీకి చాలా ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

### సైబర్ మోసాలపైప్రజలు అప్రమత్తంగా ఉండాలి :-

పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల కు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , ఆర్ఎస్ఐ కృష్ణ, సీఈఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్ అజర్,మల్లేష్ పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను, పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఈవీఎం ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉంటూ, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (మే 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఫ్రీ సమ్మర్ క్యాంప్ ముగింపులో జిల్లా జడ్జి భరత లక్ష్మి

**- తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలి**

తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలి... విద్యార్థినీలు తాము నిర్దేశించుకున్న లక్ష్యం కోసం ఆలోచించి అడుగులు వేయాలని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్. భరత లక్ష్మీ అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు ఫ్రీ పోలీస్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా జడ్జి జి.వి. ఎన్. భరత లక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ తల్లి, దండ్రులు, చెప్పిన మాటలు విని వాటిని మనము అలవాటు చేసుకున్నప్పుడు మనం ఇతరులతో ఎలా మాట్లాడాలో మంచి మెలకువలు నేర్చుకోగలిగిన వారము అవుతామన్నారు. విద్యార్థినీలు చదువుకునే సమయంలో ఎక్కువగా ఈవ్ టీజింగ్ ఇబ్బందులు ఉంటాయి. అందుకోసం మనం ఏం చేయాలి. ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలను ఈ సమ్మర్ క్యాంప్ లో నేర్చుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు.భవిష్యత్తులో కెరీర్ బిల్డప్ చేసుకోవాలని, క్యారెక్టర్ బిల్డప్ చేసుకోవాలని తెలిపారు. అయితే ఇందులో కెరీర్ బిల్డప్ కన్న, క్యారెక్టర్ బిల్డప్ జీవిత కాలం ఉపయోగపడు తుందన్నారు. ఈ రోజుల్లో సెల్ ఫోన్ కు ప్రతి ఒక్కరూ బానిస అవుతున్నారు సెల్ ఫోన్ వదిలివేయాలి, సెల్ఫోన్లను ఎంత దూరం పెడితే మీకు అంత మంచిది




తెలిపారు. సెల్ ఫోన్ ఉపయోగం వల్ల మంచి,చెడు రెండు ఉంటాయన్నారు. మంచి కన్న చెడు ఎక్కువగా ప్రభావితం అవుతున్నందున ఎంత తక్కువ ఉపయోగిస్తే అంత మంచిదన్నారు. పర్సనల్, ప్రైవసీ రెండు ఉంటాయి పర్సనల్ ఎంత ముఖ్యమో ప్రైవసీ కూడా అంతే ముఖ్యమన్నారు. రోజువారీగా మనం నేర్చుకున్నది ఇతరులకు తెలపడం ద్వారా మంచి భవిష్యత్తు లో స్థిరపడతారు తెలిపారు. ఇలాంటి సమ్మర్ క్యాంప్ లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ బాలిక లు సమాజంలో ఎలా ఉండాలనే విషయాల ను ఈ క్యాంప్ లో నేర్చుకున్నారని విద్యార్థినీలకు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు సెల్ఫ్ మోటివేషన్ తరగతుల ద్వారా ఎన్నో నేర్చుకున్నారని, తైక్వాండో,సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తో వారిని వారు రక్షించుకోవడానికి పలు మెలకువలు నేర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు.



ప్రతి ఒక్క విద్యార్థిని అపాయం జరిగితే స్పందించాలని చూసిన వాటిని చెప్పేందుకు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. ప్రతీ ఒక్కరు అన్నింటిలో మంచి స్కిల్స్ పెంపొందించుకోవాలని మంచిగా ఆలోచించి విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా ఆలోచన దృక్పథం విద్యార్థినీలకు పెరిగి కొంతమేర మార్పు దిశగా అడుగులు వేయడం శుభపరిణామం అన్నారు.ప్రి సమ్మర్ క్యాంప్ లో విద్యార్థినిలు నేర్చుకున్న మెలకువలను ప్రదర్శించారు. ఈ ఫ్రీ సమ్మర్ క్యాంప్ లో శిక్షణ పొందిన వారికి ముఖ్య అతిథి జిల్లా జడ్జీ భరత లక్ష్మి, కమీషనర్ సాయి చైతన్యలు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐ.పి.ఎస్. సాయి కిరణ్ నిజామాబాద్ సౌత్ రూరల్ సి.ఐ సురేష్ కుమార్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కిషన్, తైక్వాండో ట్రెయినర్ మనోజ్, జె.సి.ఐ సభ్యులు విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**- స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన్న**





2024 - 25 విద్యా సంవత్సరం మార్చి నెలలో జరిగిన ఇంటర్ వార్షిక పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రణాళికను రూపొందించి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డేన్న అన్నారు. రాష్ట్ర ఇంటర్ కమిషనర్ హైదరాబాద్ ఇంటర్ విద్య అధికారి ఒడ్డెన్న ను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించారు. కమీషనర్ ఆదేశం మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నిజామాబాద్ ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడ్డెన్న మాట్లాడుతూ మే 20వ తేదీ వరకు జరగబోయే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు 15 రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పాస్ కావడానికి అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని బోధిస్తూ వారు అందరూ 100 శాతం పాస్ అయ్యే విధంగా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యక్ష తరగతులు లేదా ఆన్ లైన్ తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఒక సబ్జెక్టు, రెండు సబ్జెక్టులు, మూడు సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థుల జాబితాలను రూపొందించి ప్రత్యేకంగా వారందరికీ సమాచారం అందజేసి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణపై సమీక్ష నిర్వహించి నివేదికలు అందజేయడం జరుగుతుందని ప్రత్యేక అధికారి ఒడ్డెన్న తెలియజేశారు.జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని సబ్జెక్టుల సంబంచిన అధ్యాపకులు కళాశాలకు హాజరై ఫెయిల్ అయిన విద్యార్థుల జాబితా సేకరించి వారందరికీ సమాచారం అందజేసి తరగతులకు హాజరయ్యేట్లు ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్ అడ్మిషన్ షెడ్యూలు విడుదల అయిందని ప్రతి ప్రిన్సిపాల్ పదవ తరగతి పాసైన విద్యార్థుల జాబితాలను సేకరించి ప్రత్యక్షంగా విద్యార్థులను కలుస్తూ వారిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. ప్రతి అధ్యాపకుడు తన కళాశాల పరిధిలోని ప్రభుత్వ, పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు సందర్శించి విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ సెల్ ఆర్గనైజర్ నరసయ్య, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారివారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని,



ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, తాగునీటి వసతి అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవా లని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## క్లాస్మేట్ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన మిత్ర బృందం

- పట్టు వస్త్రాలు బహుకరించిన సమ్మిగౌడ్..



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మోరిపిరాల గ్రామానికి చెందిన తోటి క్లాస్మెట్ పెందోట నాగమణి-శ్రీనివాస్ ల కుమార్తె యశశ్విక వివాహం పెళ్లి కుమారుడు మణికంఠా చారి తో శుక్రవారం తొర్రూరు మండలం నాంచారి మాడూరు లోని నవోదయ హై స్కూల్ ఎదురుగా ఉన్న రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో వివాహం జరగగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండేట్లు ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతన దంపతులతో పాటు వారి కుటుంబానికి నూతన పట్టు వస్త్రాలు బహుకరించారు..ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన మిత్రులు సమ్మి గౌడ్ తో పాటు గిరిక సురేష్,కన్నయ్య, సాయి,నాగరాజు సుమలత,మంజుల తదితరులు ఉన్నారు..

# చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణి





ధన్ పాల్ లక్ష్మి బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణి కేంద్రంను గురువారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించా రు. ఈ సందర్భంగా లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా ధన్ పాల్ లక్ష్మి బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత అంబలి పంపిణి కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి చేపట్టడం జరుగుతుంద న్నారు. 11 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ఈ అంబలి పంపిణీ కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాల నుండి మా ట్రస్టు ద్వారా నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం వేసవి కాలం ముగిసే వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్షి రమేష్ (లలిత రైస్ హౌస్) వారి ప్రాంగణంలో నిర్వహిస్తున్నందుకు గాను వారికి నా యొక్క ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ వారికి తోచిన విధంగా సమాజ సేవలో పాలుపంచుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో పీఎల్ఎంఎస్ పెట్రోల్ బంక్ అధినేత దిగంబర్ పవర్, తాజా మాజీ కార్పొరేటర్ బైకన్ సుధా మధు, నగర ప్రముఖులు పున్నయ్య,సదాశివ, బీజేపీ మండల అధ్యక్షులు తారక్ వేణు,శిలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు



టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగ%శీ% విజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్ సహాయ కార్యదర్శి పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ ,పానిగంటి మహేందర్,కుర్ర రాజేందర్ , కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాష, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## తుమ్మనపల్లి గ్రామంలో మొట్టమొదటి దళిత ఎంబీబీఎస్ డాక్టర్ పట్టపొందిన మిడదొడ్డి అరుణ్ కుమార్,,,ఏ

హుజూరాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామ ముద్దు బిడ్డ మొట్టమొదటి ఎంబీబీఎస్ డాక్టర్ పట్ట భద్రుడు నిరూపేద కుటుంబానికి చెందిన మిడిదొడ్డి లింగయ్య పుష్ప గార్ల రెండవ కుమారుడు మిడిదొడ్డి డాక్టర్ అరుణ్ కుమార్ ఎంబీబీఎస్ డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా తుమ్మనపల్లి అంబేద్కర్ యూత్ వారు ఘణంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మిడిదొడ్డి రమేష్ అంబేద్కర్ యూత్ గౌరవ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు అంబేద్కర్ సంఘం నాయకులు మిడిదొడ్డి సురేష్ (మిల్క్) మిడిదొడ్డి విజయ్



మిడిదొడ్డి శ్రీనివాస్ రొంటాల సృజన్ కుమార్ మిడిదొడ్డి మహేందర్ మిడిదొడ్డి రాజేష్ మిడిదొడ్డి రాజు సుధాకర్ ఆరపెల్లి పవన్ మిడిదొడ్డి కొమురయ్య సురేష్ అరుణ్ శంకర్ తదితరులు పాల్గొన్నడం జరిగింది

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

**● కరపత్ర ఆవిష్కరణలో సిఐటియు పిలుపు**



మహాబూబబాద్ జిల్లా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ లు కోరారు . శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాల్లో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను దూకుడుగా ముందుకు తీసుకుపోతుందని అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను ఏర్పాటు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కోత విధించి సామాన్యులపై భారాలు మోపుతుందని, కార్పొరేట్ గుత్తా సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రూపాయలు రాయితీలు అందజేస్తూ పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని మరింత దారిద్రం వైపు తీసుకుని వెళుతుందని వారు తెలిపారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక విధానాల వలన ఇవి మరింత తీవ్రతరం అవుతున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం కోసం కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు అన్నీ కలిసి ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నాయని. ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సంఘటిత, అసంఘటిత పేదలు సవాల్ విసరాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సమ్మె జయప్రదం కోసం సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణగంటి రాజన్న, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, సిఐటియు పట్టణ కన్వీనర్ కుంట్ల నాగన్న, చీపిరి యాకయ్య, గౌని వెంకన్న,వరిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవిష్యత్తు సమగ్రంగా నడవాలి




**● టిపిసిసి ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్**

మహబూబాబాద్ జిల్లా రాహుల్ గాంధీ చూపిన సామాజిక దారిలో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటి కథను విని, సామాజిక న్యాయమే ధ్యేయంగా, అణగారిన వారికి అవకాశం ఇవ్వాలని, ఒక్కొక్కరి గొంతు ఈ లెక్కలో చేర్చాలని, కుల గణన ద్వారా సమానత్వం పెంచాలి అనే దృఢ సంకల్పంతో.. దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా..యావత్ బీసీ సామాజిక వర్గానికే వన్నె తెచ్చే విధంగా,తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కులగణన విధానం చేపట్టిన తీరును..ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి డిపార్ట్మెంట్ నూతన చైర్మన్ డాక్టర్ అనిల్ జైహింద్ ఆధ్వర్యంలో కార్యనిర్వాహక సమావేశంలో,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరఫున హాజరై వివరించడం జరిగింది.నా కర్తవ్యాన్ని నిర్వహించడంతో పాటు ఒక బీసీ బిడ్డగా ఈ అవకాశం గర్వకారణం.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పోరిక సాయి శంకర్



మహబూబాబాద్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు పోరిక సాయి శంకర్ నాయక్ పరామర్శించిన వారిలో... వావిలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ సుందర్ భార్య బ్లడ్ క్లాట్ తో పదపడ్తుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు...కంబాలపల్లి గ్రామానికి చెందిన మహబూబాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు...జామండ్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల నవీన్ నానమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకుని,ఆర్థిక సహాయం చేసి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు...వాటికంటే ముందు మాజీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్సారి ఇంట్లో తేనేటి విందుకు హాజరయ్యారు.వారితో పాటు మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గుగూలోత్ వంశీ నాయక్,బయ్యారం పిఎసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,మాలోత్ అరుణ్ నాయక్, భరత్, సిద్ధూ, విక్రమ్, హస్సేన్, ఫరూక్, ఇంతియాజ్, ఫహద్, బాబీ తదితరులు ఉన్నారు...

# నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**● ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారికి చిత్ర పటానికి పాలాభిషేకం...**

**● కేంద్ర ప్రభుత్వం చేసే జనగణన కులగణన హర్షనీయం..**

**● ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బొమ్మగాని సతీష్ ఓబీసీ మోర్చా సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు విచ్చేశారు**



ప్రియతమా నాయకుడు మన దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశములో జనాభా లెక్కలు తేల్చడంతో పాటు కులగణన కూడా చేపట్టాలని నిర్ణయం తీసుకుంది...ఈ నిర్ణయం పై దేశములోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్ని కులాలకు సంక్షేమ అభివృద్ధి జరుగుతుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు...2011 పూర్తి స్థాయి జనభా లెక్కింపు జరిగింది దాని తరువాతా 2021 లో జరగాల్సిన జనాభా లెక్కలు %ఎశీఱఙూవ% కారణంగా వాయిదా పడటముతో జనాభా లెక్కలు తేల్చడం ఆలస్యమైంది...కులగణనా 1931 బ్రిటిష్ పాలనలో జరిగింది ఇప్పటి వరకు మళ్ళీ కులగణన ప్రస్తావన లేదు 60 ఏళ్ళు పాలించినా కాంగ్రెస్ పాలకులు ఎందుకు కులగణనా చేయలేదు ఇవల మేము కులగణనా చేసిన చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కారు చేసిన కులగణన ఎందుకు బహిర్గతం చెయ్యట్లేదని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాం.తెలంగాణా రాష్ట్రంలో కేవలం బీసీలు 52% జనాభా కలిగి ఉన్న...ఇక్కడి ప్రభుత్వం 42% రిజర్వేషన్ పెట్టి అందులో ముస్లిం కులాలను కలపడం వల్ల తెలంగాణలోని %దీజ% లు నేరుగా నష్టపోతున్నారు.. కొన్ని రాష్ట్రాల్లో వారి సొంత ప్రయోజనాలకోసం ఇష్టానుసారంగా కులగణన చేపట్టారు..కేంద్ర ప్రభుత్వం జనగణన తో పాటు కులగణనా నిర్వహించి అన్నికులలకు.సామాజిక న్యాయం చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు: కంచర్ల శంకరయ్య, ముష్క వెంకటేష్ ,ఆడపు శ్రీ వర్ధన్ చిదురాల వెంకటేష్,పెరుగు మధు.అల్లి కుమార్ , చదరం రాకేష్ ,కోడెం రమేష్.అంబిరి శ్రీనివాస్, సుకనే సుధాకర్, తిప్ప రాజకుమార్ .పల్లవేన విజయ్ , సూర్యనారాయణ , ముప్పు రమేష్, శుభవర్ధన్,దాసరి తేజ,మంతుర్తి తిరుపతి తాజా మాజీ సర్పంచ్: కోమ్మిడి నిరంజన్ రెడ్డి శ్యామల సురేష్ రెడ్డి లు పాల్గొన్నారు

# నరెంద్రమోది కి పాలాభిషేకం చేస్తున బిజెపి శ్రేణులు



ఆమనగల్లు మున్సిపాలిటీ అటల్ బిహారీ వాజ్పేయి చౌరస్తాలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. మాట్లాడుతూ దేశంలో జనగణన తోపాటు కులగణన చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం.. ఇంతటి నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ యావద్దేశం కృతజ్ఞతలు తెలియజేయాల్సిందిగా అలాగే ఈ సందర్భంగా దేశంలో ఉన్న ఓబీసీలకు జనగణన మరియు కులగనన చేయడం వలన ఓబీసీలు చాలా లబ్ధి పొందుతారు.. అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్ణయించే ప్రణాళికలలో మరింత ఖచ్చితమైన వివరాలతో అందించదానికి వీలుగా ఉంటుంది.. ఉద్యోగ నియామకాలు మరియు బడ్జెట్ వనరుల పంపిణీ లో మరింత ఖచ్చితత్వం తో కూడుకున్న ప్రగతి సాధ్యం అవుతుంది..అలాగే జనాభా లెక్కల ప్రకారం ఎవరికి ఎంత వాట రావాలో అంత వాటా దక్కుతుంది..స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ ,ఎస్సీ, ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలికన్నీరు కారుస్తున్నారు ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు.బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ఈ దేశ ప్రధానమంత్రిని చేసింది. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు. 60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు. 2014 లో ఒక దళిత బిడ్డను 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది. మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుంది. ఇది హర్షణీయం. ఓబీసీలకు గొప్ప గుర్తింపు. రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.మోదీ. మంత్రులకు కృతజ్ఞతలు. బిజెపి ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని ఇది నిరూపించింది.దేశ జనగణన కులగననకు నరేంద్ర మోడీ సహకరించినందుకు గాను ప్రతి మండల కేంద్రంలో జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ. పాలాభిషేకం పుష్పాభిషేకం చేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను జిల్లా పార్టీ కోరుతుంది..ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో కుల సంఘాల నాయకులు, ఓబీసీ సంఘాల నాయకులు, ఒబిసి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, ఆమనగల్లు ముపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి,ఆమనగల్లు మున్సిపాలిటీ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ రాంపాల్ నాయక్,దుర్గయ్య మాజీ కౌన్సిలర్స్ చెన్నకేశవులు, శ్రీశైలం యాదవ్, ఝూన్సీ శేఖర్, మేడిశెట్టి శ్రీధర్,నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం పార్లమెంట్ కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఆమనగల్లు బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు శ్రీనివాస్, ఓబీసీ మోర్చా విష్ణు చారి, వరికుప్పల శీను, గోరటి గిరి, మహేష్, నరేందర్ రాథోడ్, బాలు నాయక్ మల్లయ్య,కేశవులు,సాయిబాబా, శ్రీనివాస్ చారి,బుచ్చయ్య,యాదయ్య,ఆనందు, ముక్తాల వెంకటయ్య, ఎర్రోలు రాజు, అమర్ సింగ్,తౌరియా, వెంకటేష్, పెద్దయ్య, తల్లోజు శ్రీను బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన కమిటీని ఎన్నుకోబడిన తరుణంలో చైర్మన్ గా చింతపంటి సత్తయ్య యాదవ్ మరియు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్,పోచారం మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్య క్షేత్రంభద్రాద్రిలో ఆది శంకర జయంతి వేడుకలు.



వైశాఖ శుద్ధ పంచమి జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారి జయంతి వేడుకలు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రామానుజ జయంతి కూడా కలసి రావడంతో ఉభయ స్వామి వార్ల జయంతులను సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ శర్మ ప్రసంగిస్తూ ఆది శంకర, రామానుజ స్వామివారలు భారత సమాజానికి అనేక సేవలు అందించారని తెలియజేస్తూ ఉభయ స్వామి వార్లకు నమస్సుమాంజలులు అర్పించారు, ఈ కార్యక్రమంలో స్థానిక పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ శర్మ, పురోహిత ప్రముఖులు ఎం.వి శ్రీనివాస్, ఇంగువ. రామకృష్ణ శాస్త్రి, కలకోట శ్రీనివాసాచార్యులు, ఆర్వి శ్రీనివాస్ శర్మ, ఎస్. రాజేశ్వర శర్మ, ఆర్. కళ్యాణ్ రామ్ శర్మ, ఆరవెల్లి. జగన్నాధా చార్యులు, శలాక. లక్ష్మీనరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు

# మాద శంకర్ గౌడ్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



జనసముద్రం న్యూస్ వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు.మాద శంకర్ గౌడ్ అత్యవసర చికిత్స నిమిత్తం పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం మల్లాపూర్ లోని తన నివాసంలో ఉంటున్న మాద శంకర్ గౌడ్ ను మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్,మల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నెల్లుట్ల శ్రీనివాస్ గౌడ్,లంబు శీనన్న,బండి అశోక్ గౌడ్,మడిపడి అంజనేయులు,కోమల కుమార్,ధోని,జువ్వగాని శ్రీకాంత్ గౌడ్,పల్లె శంకర్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్,ఎర్రగుంట స్వామి,నాగయపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల జెండాలు ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము...

ప్రధాని మోడీ పర్యటనకు గుడివాడ నుంచి పదివేల మంది పాల్గొంటున్నాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి పలుచోట్ల జెండాలు ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము....ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో.... ప్రధాని మోడీ పర్యటనకు భారీగా తరలిన కూటమి శ్రేణులు, ప్రజలు ప్రజలతో కలిసి బస్సులోనే.... ప్రధాని సభాస్థలకి బయలుదేరిన ఎమ్మెల్యే రాము పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే రాము...అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు గుడివాడ నియోజకవర్గం నుండి పదివేల మంది కూటమి శ్రేణులు... ప్రజలు పాల్గొంటున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బస్సుల ర్యాలీలను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ప్రధాని మోడీ చేతుల



మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడం శుభసూచకమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం రావడం సంతోషకరమన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సభలో పాల్గొని ప్రజలందరూ సురక్షితంగా ఇంటికి చేరేలా అన్ని ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలియచేశారు. అనంతరం ప్రజలు కూటమి నాయకులతో కలిసి బస్సులోనే ప్రధాని మోడీ బహిరంగ సభకు ఎమ్మెల్యే రాము బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే రాము బస్సులోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి,చేకూరు జగన్మోహన్రావు, కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి నుండి అమరావతి తరలివెళ్లిన టిడిపి నాయకులు, కార్యకర్తలు



ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని పలువురు టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

## ప్రధానమంత్రి కి స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్.



వెలగపూడి హెలీప్యాడ్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

## అమరావతి తరలివెళ్లిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు



అమరావతి లో శుక్రవారం జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజధాని పునః ప్రారంభ కార్యక్రమానికి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ , జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాయంకుల కృష్ణ , నలబోతుల రవి ఆధ్వర్యంలో తరలి వెళ్ళడం జరిగింది.

## రాజధాని అమరావతికి తరలి వెళ్ళిన తెలుగు తమ్ముళ్లు



రాజధాని అమరావతి ప్రాంతంలో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు పల్నాడు జిల్లా మాచర్ల నుంచి అధిక సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లడం జరిగింది.

## కిశోరి బాలికలు బాల్య వివాహాల పై అవగాహన కలిగి ఉండాలిః సూపర్వైజర్ దుర్గా

బాల్యం నుండి యుక్త వయస్సు ప్రారంభ దశలో ఉన్న కిశోరి బాలికలు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి సూపర్వైజర్ వి. దుర్గా అన్నారు. శుక్రవారం అంగనవాడి సెంటర్లలో కిశోరి బాలికలకు వేసవి కాల శిక్షణ తరగతులు ఐసిడిఎస్ మాచర్ల ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న మాచర్ల పట్టణంలోని 7,8,9 వార్డు అంగన్వాడి సెంటర్లలో కిషోరి వికాసం కార్యక్రమం సూపర్వైజర్ వి. దుర్గ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కిశోరి బాలికలతో పరిచయ కార్యక్రమం,వారి లక్ష్యాలను తెలుసుకోవడం తదుపరి ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించుటకు కారణాలు,ఈ కార్యక్రమం



నిర్వహించుట వలన కలిగే లాభాలు తెలియపరచి బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశా వర్కర్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదైనా నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించండి మహాప్రభో : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము

పల్నాడు జిల్లా నర్సరావుపేట సిపిఐ కార్యాలయంలో శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూగత ప్రభుత్వం కుడి కాలువ పూడికలు తీయించకపోవడం. చెట్లను పీకించకుండా సెటర్లు పగిలిపోయిన చోట పెట్టకపోవడంతో చివరి భూములకు నీళ్లు రాక పొలాలు ఎండిపోయిన పరిస్థితులు ఎన్నోసార్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల పక్షాన అర్జీలు ఇచ్చినప్పటికీ లాభం లేకుండా పోయింది. బాగా వర్షాలు పడ్డప్పుడు రైతులకు అందాల్సిన నీళ్లు సముద్రం పాలైన పరిస్థితులు ఎన్నో ఉన్నాయి. ఈ ఏడాదైనా కాలువలు రిపేరు చేయించి చివరి భూములకు నీరు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు



సంఘం రైతుల పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయటం జరుగుతుంది. ఈ సమావేశంలో ఏఐటియూసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ,గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర వికాసం.వేసవి శిక్షణా కార్యక్రమం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కిశోర వికాసం.వేసవి శిక్షణా కార్యక్రమం ను పుల్లల చెరువు సచివాలయం 1 లో శుక్రవారం ఐసిడిఎస్ పుల్లల చెరువు సెక్టార్ సూపరవైజర్ శివలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శివలక్ష్మి మాట్లాడుతూ,ప్రతి గ్రామస్థాయిలో ఎమ్మెస్కె కన్వీనర్,అంగన్వాడీ,ఆశా,వివోఏ, ఏఎన్ ఎం, ఎం ఎల్హెచ్పి పి సభ్యులతో కూడిన కమిటీ ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బడిలో చదువుతున్న,చదువు మానేసిన 11 నుంచి 18 సంవత్సరాల బాల బాలికలకు లైంగికవిద్య గురించి,బాలల హక్కులు రక్షణ చట్టం పివోసీఎస్వో గురించి ఉన్నతవిద్య నైపుణ్యాలు,కెరీర్ మార్గదర్శకత్వం,కౌమార బాలికల నాయకత్వం, సాధికారత, ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు, శారీరక వ్యాయామం,క్రీడలు,ఆటల ప్రాముఖ్యత,బాల్య



వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు వాటి నివారణ,లింగ వివక్షత పట్ల అవగాహనకల్పించుట ద్వారా వారి నైపుణ్యాలు మెరుగుపరచడం,బాల్య వివాహాలను నిర్మూలించుట లక్ష్యంగా మే 2 నుండి జూన్ 10 వ తేదీ వరకు,వారంలో ప్రతి మంగళవారం,ప్రతి శుక్రవారం అనగా 12 వారాలు ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఇందిరాప్రసాద్,డాక్టర్ లక్ష్మీ నరసింహస్వామి,సిసి డేవిడ్, అంగన్వాడీ కార్యకర్తలు,ఏ ఎన్. ఎంలు,ఆశాలు వివోఏ లు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల బీభత్సం..!! నేలరాలినమామిడికాయలు..!!

అన్నమయ్య జిల్లా రాయచోటి వీరబల్లి మండలంలో ప్రతి ఏటా అతివృష్టి అనావృష్టి వల్ల మామిడి రైతులు నష్టపోతునే వస్తున్నారు.. ఈ ఏడాది కూడా ఆలస్యంగా పూత రావడం అరకొరగా కాయలు రావడం ఆనవాయితీగా మారింది. ప్రస్తుతం గురువారం రాత్రి వీచిన ఈదురుగాళ్లకు అరకొరగా కాసిన మామిడికాయలు నేల రాలిపోయాయి.. దీంతో మామిడి రైతులు వ్యాపారస్తులు దిగులు చెందుతున్నారు. పెట్టిన ఖర్చులు కూడా రావని ఆందోళన చెందుతున్నారు.. ఎన్నో ఆశలతో ఈ ఏడదైనా కొంచెం లాభాలు వస్తాయన్న ఆశలు, చివరికి నష్టాలు వచ్చేలా ఉన్నాయని రైతులు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు.. మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించాలిశ్రీధర్ రెడ్డి మండల టిడిపి సీనియర్ నాయకులు ప్రతి ఏటా నష్టపోతున్న మామిడి రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రభుత్వం నుంచి అందేలా చూడాలని మండల టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు, గత పది సంవత్సరాలుగా ప్రతి ఏటా



మామిడి రైతులు నష్టపోతూనే ఉన్నారు అటు అతివృష్టి ఇటు అనావృష్టితో ఏదో కారణం చేత మామిడి రైతులు నష్టపోతున్నారు.. దళారి వ్యవస్థ అధికమైంది.. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుల నుంచి మామిడి కాయలు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ప్రస్తుతం గురువారం రాత్రి ఈదురు గాలులకు నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే వారికి తగిన నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు..

## నరేంద్ర మోడీ సభకు అమరావతి తరలివెళ్లిన డ్వాక్రా మహిళలు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో శుక్రవారం జరిగే పునః శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు, యర్రబాలెం గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు ఎన్డీయే ప్రభుత్వం కేటాయించిన ఆర్టీసీ బస్సులో తరలి వెళ్ళడం జరిగింది.

## డాక్టర్ కోడెల శివప్రసాద్ విగ్రహావిష్కరణ లో పాల్గొన్న మంత్రి రవి ఎంపీ లావు , ప్రభుత్వ చీఫ్ విప్ జీవి .

నరసరావుపేట పట్టణంలోని లింగంగుంట్ల రోడ్డులో గల ప్రభుత్వ ఏరియా



హాస్పిటల్‌లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి సభాపతి, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కోడెల శివరాం గారు పాల్గొని స్వర్గీయ కోడెల శివప్రసాద్ కి నివాళులర్పించారు. జీవి మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాద్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఒక గొప్ప నాయకుడని, ప్రజల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అరవింద్ బాబు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన రహదారిని నల్లరేగడి మట్టితో నింపేసిన కాంట్రాక్టర్లు.

ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి - అచ్చంపేట-వేల్పూరు గ్రామం వద్ద ప్రధాన రహదారిపై నల్లమట్టి పేరుకుపోవడంతో వాహనదారులు త్రీవ్ర ప్రమాదానికి



గురవుతున్నారు. శుక్రవారం వాహనదారులు తెలిపిన మేరకు ప్రధానంగా నల్లమట్టి పేరుకుపోవడానికి కారణం చుట్టుపక్కల చెరువులో ఉన్న నల్ల మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. ఈ క్రమంలో నల్లమట్టి పెళ్ళలు రోడ్డుపై కుప్పలు కుప్పలుగా పడడంతో రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం బురదమయం అయింది. వాహనదారులు పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరైతే జారిపడి ప్రమాదాల గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నల్లమట్టి కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనలో గుంటూరు నగరానికి చెందిన అరుణ్ కుమార్, అంజి లు వారు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు.


## మాచర్ల లో రుచికి, శుచికి కేరాఫ్ అడ్రస్ “వాసంతి టిఫిన్స్ & మిల్లెట్స్”

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో నాయుడి గారి బిల్డింగ్ ఎదురుగా నూతనంగా ప్రారంభించిన వాసంతి టిఫిన్ మిల్లెట్ సెంటర్ కి ఒకసారి వచ్చి ఐటమ్స్ రుచులను ఆస్వాదించండి, మీకే తెలుస్తుంది అని సెంటర్ నిర్వాహకులు కంభంపాటి అనిల్





కుమార్ అన్నారు. నూతన ప్రారంభోత్సవం సందర్భంగా కష్టమర్లకు ది.2.5.2025 అనగా శుక్రవారం కూడా ఉచితంగా టిఫిన్స్ అందిస్తూ తన దాన గుణాన్ని చాటుకున్న ఏకైక వ్యక్తి కంభంపాటి అనిల్ కుమార్. శుక్రవారం మాచర్ల నియోజకవర్గ ఏపియూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో పాత్రికేయులు వాసంతి టిఫిన్స్ %డ% మిల్లెట్స్ కి వెళ్లి టిఫిన్ చేసి రుచుల పట్ల సంతృప్తి వ్యక్తం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టిఫిన్ చేసి వెళ్ళే ప్రతి ఒక్కరూ అనిల్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.





# పద్మనాభస్వామి ఆలయం చుట్టూ జటాధర

టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచరల్ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ- సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', 'సీటీ-మార్','సీతా రామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్ గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.

# స్పిరిట్ కోసం వంగా ముమ్మర యత్నాలు





ప్రభాస్ నటించబోయే సినిమాలలో సందీప్ రెడ్డి వంగాతో చేస్తున్న స్పిరిట్ కోసం అభిమానులు ఎదురు చేస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్రీ ప్రొడక్షన్ వర్క్‌తో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కొత్త నటీనటులను ఫైనల్ చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు ప్రభాస్ ఫౌజీ. రాజాసాబ్ షూటింగ్స్ పూర్తి చేసేలా జెట్ స్పీడ్‌లో ఉన్నాడు. వీలైనంత త్వరగా స్పిరిట్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నాడు వంగా .ఈ సినిమాలో ఫస్ట్ టైం పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు ప్రభాస్. కానీ ఇప్పుడు ఈ సినిమాపై రకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ ముందుగా రాజాసాబ్, ఫౌజీ సినిమాలను ఫినిష్ చేసి ఆ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమా స్టార్ట్ చేస్తాడని ఆ వెంటనే నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో కల్కి 2 చేసి లైన్ లోనే సలార్ 2 ను కూడా చేసేలా ప్లానింగ్ జరుగుతోందట. ఇవన్నీ ఫినిష్ అయ్యాకే సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్ ఉంటుందని టాక్ నడుస్తోంది. అయితే ఇవన్నీ ఫేక్ అని విశ్వసనీయ సమాచారం. సందీప్ రెడ్డి వంగా మరే ఇతర సినిమాలు చెయట్లేదు. ఇటీవల ఆయన కథ చెప్పడానికి రెండుసార్లు చెన్నైకి వెళ్లి విజయ్ సేతుపతితో చర్చించారు. ప్రస్తుతం సేతుపతి గ్రీన్ సిగ్నల్ కోసం సందీప్ ఎదురు చూస్తున్నారు. అలాగే ఈ సినిమాకు సంబంధించి మ్యూజిక్ సిట్టింగ్ చాలా కాలం క్రితం ప్రారంభమయ్యాయి. మరోవైపు లొకేషన్స్ వేటకూడా కొనసాగిస్తున్నాడు సందీప్. అందులో భాగాంగానే 4 స్థానాలను ఖరారు చేశారని కూడా తెలిపారు.

# నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో: అజిత్



కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు-న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృధా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ఎ లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటు-డయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను అని అజిత్ తెలిపారు. 18 ఏళ్ల ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు-ంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు-దలతో అన్నిటిపై పట్టు-సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.

# వాళ్లు మాత్రమే మనఃశ్శాంతిగా నిద్రపోగలరు: పూరి జగన్నాథ్



జీవితంలో సక్సెస్‌ఫుల్‌గానే బతకాలనే రూల్ ఏమీ లేదు. అన్ సక్సెస్‌ఫుల్‌గానూ బతకొచ్చు అంటున్నారు దర్శకుడు పూరి జగన్నాథ్. 'పూరి మ్యూజింగ్స్' పేరుతో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్న ఆయన.. తాజాగా 'అన్ సక్సెస్‌ఫుల్' అనే అంశంపై మాట్లాడారు."సక్సెస్‌ఫుల్ అనేది డీల్‌కాదు. అసలు సక్సెస్ అంటే ఏంటి? పెద్ద ఉద్యోగం.. పెద్ద ఇల్లు.. ఖరీదైన కారు. ఇవన్నీ సంపాదించి కూడా కుళ్లి కుళ్లి ఏడుస్తున్న వాళ్లు ఉన్నారు. మీరు అనుకున్నవి సాధించలేకపోయారు. అయితే నష్టం ఏముంది? ఒక్కోసారి ఫెయిల్ కావచ్చు. మీరు అనుకున్న గమ్యం చేరలేకపోవచ్చు. అలాగని మిమ్మల్ని మీరు తక్కువ అంచనా వేసుకోవద్దు. ఒకప్పుడు వాన్ గోహ్, కాఫ్కా.. వీళ్లంతా తమని తాము ఫెయిల్యూర్‌గా భావించారు. కానీ, వాళ్లు చేసిన పని సక్సెస్ కంటే గొప్పది. చుట్టూ చూడండి. సాధారణ జీవితం గడిపే ఎంతో మంది ఉంటారు. వాళ్లు ఇష్టపడే పనిని ఎంతో ఇష్టంగా చేస్తారు. ఎలాంటి గుర్తింపు, ప్రశంస కోసం చేయరు""రోజూ చేపలు పట్టేవాడు ఎంతో మందికి తిండి పెడతాడు. స్కూల్ టీచర్ మనసు పెట్టి పాఠాలు చెబుతుంటే, ఎన్నో వేల మంది పిల్లల జీవితాలు మారిపోతాయి. తోటమాలి దగ్గర మొక్కలు కొనుక్కొని దేశమంతా నాటుతాం. అవి మహావృక్షాలు అవుతాయి. ఎంతో మందికి నీడనిస్తాయి. అయితే, సొసైటీ పరిభాషలో వీళ్లంతా సక్సెస్‌ఫుల్ పీపుల్ కాదు. అయితే, వీళ్లంతా బిలియనీర్ కంటే ఆనందంగా ఉండగలరు. మనఃశ్శాంతిగా నిద్రపోగలరు. అందరూ క్లాస్ టాపర్ కాలేరు. అలాగని మిగిలిన వాళ్లు పనికిరాని వాళ్లేమీ కాదు. ప్రపంచమంతా సక్సెస్‌స్టోరీలను మాత్రమే సెలబ్రేట్ చేసుకుంటుంది. అందులో మన కథలేదని బాధపడొద్దు" "మీ జీవితాన్ని సంపద, పేరు ప్రఖ్యాతులు, అధికారం వంటి వాటితో పోల్చుకోవద్దు. మీ దారిలో మీరు సక్సెస్ అవ్వండి. అందరూ అనుకునే సక్సెస్ లేకపోయినా సరే మన జీవితాన్ని అర్థవంతంగా మార్చుకోవచ్చు. సంతోషం సక్సెస్ లేకపోయినా దొరుకుతుంది. ఇష్టమైన పని చేసుకుని, హ్యాపీగా నిద్రపోతే అంతకంటే సక్సెస్ ఏముంటుంది. ఇది ప్రపంచంలో ఒక శాతం ప్రజలు మాత్రమే అనుభూతి చెందగలరు. సక్సెస్ కంటే మీ ఆనందం గొప్పది. అందుకే జీవితంలో అన్ సక్సెస్‌ఫుల్‌గా ఉన్నా తప్పేమీ లేదు" అని పూరి జగన్నాథ్ అన్నారు.



# అల్లు అర్జున్ షారుక్‌ఖాన్ కాంబో

## - విజయ్ దేవరకొండ ఆసక్తికర వ్యాఖ్యలు

సౌత్, నార్త్ యాక్టర్స్ కాంబినేషన్‌పై హీరో విజయ్ దేవరకొండ స్పందించారు. అల్లు అర్జున్ , షారుక్‌ఖాన్ కాంబోలో ఓ సినిమా వస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 'వేవ్స్' లో.. 'సినిమా: ది సాఫ్ట్ పవర్' ప్యానెల్‌లో బాలీవుడ్ హీరోయిన్ కరీనా కపూర్, దర్శక, నిర్మాత కరణ్ జోహార్ తో కలిసి విజయ్ దేవరకొండ పాల్గొన్నారు. "అల్లు అర్జున్, షారుక్‌ఖాన్ సినిమాలు బాక్సాఫీసు వద్ద రూ.1000 కోట్లకుపైగా వసూలు చేశాయి. అలాంటి వారిద్దరూ కలిసి ఓ సినిమా చేస్తే ఎలా ఉంటుందో ఊహించండి. కాంబినేషన్లు తప్పనిసరి. ఉత్తరాదికి చెందిన ఓ స్టార్ హీరో, దక్షిణాదికి చెందిన ఓ స్టార్ హీరో కలిసి పనిచేస్తే బాగుంటుంది" అని పేర్కొన్నారు.భాష గురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ హాలీవుడ్ ప్రముఖ నటుడు బ్రాడ్‌పిట్ ప్రస్తావన తీసుకొచ్చారు. బ్రాడ్‌పిట్ తనకంటే 100 రెట్లు ఎక్కువ సంపాదిస్తున్నాడని, అందుకు కారణం ఇంగ్లిష్‌లో ఆయన నటించే సినిమాలు ప్రపంచంలో ఎక్కువ మందికి చేరువకావడమేనని పేర్కొన్నారు. 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)'ను కేంద్ర ప్రభుత్వం ముంబయిలో గురువారం ఘనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ నెల 4 వరకు కొనసాగనున్న కార్యక్రమంలో కరీనా, విజయ్, కరణ్‌లతోపాటు నాగార్జున, ఆమిర్‌ఖాన్, విక్రాంత్ మస్సే, రవి మోహన్, ఓం రౌత్ తదితర సినీ ప్రముఖులు నేడు పాల్గొన్నారు.

# నాకూ అలా చూడడమే ఇష్టం: 'బాహుబలి', 'పుష్ప'పై నాగార్జున కామెంట్స్

'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)'లో టాలీవుడ్ ప్రముఖ నటుడు నాగార్జున శుక్రవారం పాల్గొన్నారు. ఆ సమ్మిట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ స్టాల్'ను ఆవిష్కరించారు. అనంతరం.. కార్తి, ఖుష్బూ, అనుపమ్‌ఖేర్‌తో కలిసి 'పాన్ ఇండియా సినిమా'పై నాగార్జున మాట్లాడారు."పుష్ప' సిరీస్ సినిమాలు తెలుగు కంటే వేరే భాషల్లో ఎక్కువ వసూలు చేశాయి. 100లో 90మంది తమ ఒత్తిడి పోగొట్టుకునేందుకు తెరపై జరిగే మ్యాజిక్ (సినిమాలు) చూసేందుకు ఇష్టపడుతుంటారు. నేటితరం ప్రేక్షకులు హీరోలను.. పుష్పరాజ్, రాకీ (కేజీయఫ్), బాహుబలిలాంటి లార్జర్ దేన్ లైఫ్ రోల్స్‌లో చూడాలనుకుంటున్నారు. నేనూ అదే ఇష్టపడతా. కేవలం హీరోల ఎలివేషనే కాదు బలమైన కథలతోనే ఆయా చిత్రాలు విజయాలు సాధించాయి. రాజమౌళి 'బాహుబలి'ని తెలుగులోనే తెరకెక్కించినా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియన్స్ దాన్ని ఆదరించారు" అని పేర్కొన్నారు ఆమిర్‌ఖాన్, కరీనా కపూర్, విజయ్ దేవరకొండ తదితరులు ఆ వేడుకకు నేడు హాజరయ్యారు. గురువారం ప్రారంభమైన సమ్మిట్.. ఆదివారం వరకు కొనసాగనుంది.'స్టూడియోస్ ఆఫ్ ది ఫ్యూచర్' టాపిక్‌పై ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ.. "భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మంచి డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఉండాలి. భారతీయ సినీ నిర్మాతలు.. విదేశాల్లో డిస్ట్రిబ్యూషన్ గురించి ఆలోచిస్తే మార్పు మొదలవుతుంది. దేశవ్యాప్తంగా మరిన్ని స్క్రీన్స్ పెంచేందుకు ఇన్వెస్ట్ చేయాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. 'స్త్రీ 2' నిర్మాత దినేశ్ విజన్ ఆమిర్ వ్యాఖ్యలను సమర్థించారు. కంటెంట్ కింగ్ అయినా.. డిస్ట్రిబ్యూషన్ గాడ్ అని పేర్కొన్నారు.

